# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 6 డిసెంబర్ 2023 8 పేజీలు


## జిల్లాలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలి



8లో...




## కీలకం కానున్న సింగరేణి ఎన్నికలు



గోదావరిఖని, ప్రభాతవార్త: రాష్ట్ర శాసన సభకు ఎన్నికలు జరిగిన అనంతరం సింగరేణి వ్యాప్తంగా కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు జరగడం కీలకంగా తయారయ్యింది. సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియా ఆరు జిల్లాల్లో విస్తరించి ఉంది. ఆరు జిల్లాలలోని 11 నియోజక వర్గాలకు 11 హస్తగతం కావడం గమనార్హం. అయితే ఇందులో సింగరేణి కేంద్ర కార్యాలయం ఉన్న కొత్త గూడెం అసెంబ్లీ నియోజక వర్గంలో సిపిఐ పార్టీ కాంగ్రెస్ మద్ధతుతో పోటీ చేసి ఘన విజయం సాధించింది.

- కోల్‌బెల్ట్ ఏరియాలో కాంగ్రెస్ పార్టీ హవా
- II నియోజక వర్గాల్లో హస్తం కైవసం
- ఈ ఎన్నికల్లో రాజకీయ ప్రభావం చూపుతుందున్న అంచనాలు
- కారు పార్టీకి తప్పని తీవ్ర ఎదురీత
- అందరి చూపు సింగరేణి ఎన్నికల వైపే

2 లో..

### ధాన్యం కొనుగోలును వేగవంతంగా

## పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ ప్రభాతవార్త: జిల్లాలో ధాన్యం కొనుగోలును వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను సూచించారు. మంగళవారం తీగలగుట్టపల్లి, నగునూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్‌తో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో తూఫాను ప్రభావంతో అకాల వర్షాలు కురుస్తున్నందున జిల్లాలో రైతులకు ఇబ్బందులు కలగకుండా ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలకు చేరుకున్న ధాన్యం మొత్తం కొనుగోలు వేగవంతంగా పూర్తికావాలని సూచించారు. వెంటనే ట్యాట్ ఎంట్రి పూర్తి చేయాలని, కేంద్రాల్లో ధాన్యం తడవకుండ టార్పలిన్లను కప్పాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్, డీసీఓ రామానుజాచారి, డిఎం సివిల్ సప్లై రజనికాంత్, జిల్లా పౌరసరఫరాల అధికారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

### కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్



**కరీంనగర్ ప్రభాతవార్త:** కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని చెప్పారు.

2లో...

### తరగతి గదిలో తప్పనిసరిగా

## టిఎల్‌ఎం విధానం ద్వారా విద్యాబోధన చేయాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తరగతి గదిలో తప్పనిసరిగా టిఎల్‌ఎం విధానం ద్వారా విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జూపల్లి మండలంలోని కాచాపూర్ మండల ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన, కిచెన్, గార్డెన్ ఏర్పాటుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.



2లో...

# కీలకం కానున్న సింగరేణి ఎన్నికలు

మొదటి పేజి తురువాయి..

పరోక్ష మద్ధతుతో సిపిఐ గెలిచినప్పటికీ కోల్‌బెల్ట్‌లో 11 నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని హవాను చూపించింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తెల్లవారుజాము నుంచే సింగరేణి ఎన్నికల ప్రక్రియ మొదలు కావడం ఇప్పటికే బొగ్గు గనులపై కార్మిక సంఘాల ఎన్నికలపై చర్చలు జరగడం, ప్రచారాలకు సన్నద్ధం కావడం కనిపిస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన అధికార మార్పు అనే ప్రజల సెంటిమెంట్‌తో రాష్ట్రంలో పది సంవత్సరాల తరువాత కాంగ్రెస్‌లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియాలో కూడా గత పది సంవత్సరాల నుంచి బిఆర్ఎస్ అనుబంధ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) రెండు పర్యాయాలు సింగరేణిలో వరుస విజయాలు సాధించి, పది సంవత్సరాలుగా గుర్తింపు సంఘంగా ఉన్న నేపథ్యంలో ఈ సారి కార్మిక వర్గంలో కూడా గుర్తింపు సంఘం అధికారం మారాలా అనే ఆలోచన కార్మిక వర్గంలో ఉందా అని చర్చ జరుగుతుంది. సింగరేణి సంస్థలో ఆరవ సారి 2017 అక్టోబర్ నెలలో ఎన్నికలు జరుగగా, 2023 డిసెంబర్‌లో 7వ సారి ఎన్నికలు నిర్వహిస్తున్నారు. వాస్తవానికి రెండు సంవత్సరాలకు మారాల్సిన కాలపరిమితి స్పష్టమైన కాలపరిమితి ముందు ప్రకటించలేదని, అధికార పార్టీ అండతో టిబిజికెఎస్ పోరాటం చేసి అధికారాన్ని కొనసాగించింది. ఈ నేపథ్యంలో నాలుగు సంవత్సరాల కాలపరిమితి దాటిన తరువాత కొన్ని జాతీయ సంఘాలు హైకోర్టును ఆశ్రయించిన దరిమిలా సింగరేణి సంస్థలో ఎన్నికలు నిర్వహించాల్సిందేనని హైకోర్టు తేల్చి చెప్పింది. రెండు సార్లు ఇచ్చిన తీర్పును కూడా వివిధ కారణాలు చూపిస్తూ యాజమాన్యం తోడై గుర్తింపు సంఘంగా ఉన్న టిబిజికెఎస్ కూడా ఎన్నికలను వాయిదా వేస్తూ వచ్చింది. జాతీయ సంఘాలు హైకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో ఎన్నికలు ఖచ్చితంగా నిర్వహించాల్సిందేనని, ఎన్నికల తేదీని సైతం ప్రకటించడం గమనార్హం. అక్టోబర్ 27వ తేదీన జరగాల్సిన ఎన్నికలు రాష్ట్ర శాసన సభకు భారత ఎన్నికల కమీషన్ షెడ్యూల్ ప్రకటించడంతో సింగరేణి గుర్తింపు ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఇదే షెడ్యూల్ ప్రకారం తిరిగి డిసెంబర్ 27న ఎన్నికలు నిర్వహించాలని సింగరేణి యాజామాన్యాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఎన్నికల ఫలితాల మరుసటి రోజే ఆగిపోయిన ఎన్నికల ప్రక్రియను ప్రారంభించింది. సింగరేణి ఎన్నికల నిర్వహణకు నియమించిన డిప్యూటీ లేబర్ కమీషనర్ (సెంట్రల్) శ్రీనివాసులు ఈ నెల 4వ తేదీన హైదరాబాద్ కార్మిక శాఖ



కార్యాలయంలో నామినేషన్ వేసిన కార్మిక సంఘాలను ఆహ్వానించి 27న జరిగే ఎన్నికలకు ఓటర్ల జాబితాను అందజేసింది. ఇందులో ఈసారి 39,734 మంది కార్మిక ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అయితే ఎన్నికల తీర్పుపై రాజకీయ ప్రభావం ఉంటుందా అని పరిశీలకులు అంఛనా వేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉత్తర, దక్షిణ తెలంగాణ ప్రాంతాలను కలిపే సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియా ఈ ఎన్నికల ఫలితాలు కీలకం కానున్నాయి. గోలేటి ఏరియా నుంచి సత్తుపల్లి వరకు జరిగే ఈ ఎన్నికలు గతంలో బిఆర్ఎస్, కాంగ్రెస్, టిడిపి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ లాంటి పార్టీల ఫలితాలు కూడా ఉండేవి. కానీ ఈసారి నవంబర్ 30న జరిగిన ఎన్నికల్లో 11 నియోజక వర్గాల్లో కూడా కాంగ్రెస్ విజయం సాధించడం చర్చనీయాంశంగా తయారైంది. ఈ ఎన్నికల్లో ఐదు జాతీయ కార్మిక సంఘాలు ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, హెచ్ఎంఎస్, బిఎంఎస్, సిఐటియు, టిబిజికెఎస్, టిఎన్‌టియుసి, ఐఎఫ్‌టియు రెండు విప్లవ కార్మిక సంఘాలు, మరో రెండు స్వతంత్ర కార్మిక సంఘాలు ఎన్నికల్లో పోటీకి సమాయత్తం అయ్యాయి. అయితే ఇందులో కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఉన్న ఐఎన్‌టియుసి, సిపిఐకి అనుబంధంగా ఉన్న ఎఐటియుసికి, బిఆర్ఎస్‌కు అనుబంధంగా ఉన్న టిబిజికెఎస్ మూడు యూనియన్లకు మధ్యపోటీ జరుగుతుందని కార్మికులు అంఛనా వేస్తున్నారు. ఈ ఎన్నికల ఫలితాల కోసం రాజకీయ వర్గాల పరిశీలకులు అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# తరగతి గదిలో తప్పనిసరిగా టిఎల్ఎం విధానం ద్వారా విద్యాబోధన చేయాలి

మొదటి పేజి తురువాయి..

పాఠశాలలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్‌కు నీటి సరఫరా అందించేందుకు 35వేల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం పాఠశాలలో చిన్నారులతో కలెక్టర్ కాసేపు ముచ్చటించారు. పాఠశాలలో జరుగుతున్న విద్యా బోధన వివరాలను కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. చదవడం, రాయడంతో విద్యార్థులకు ఉన్న ప్రావీణ్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రాథమిక స్థాయిలోనే చదవడం, రాయడం, కనీస అభ్యాసన సామర్థ్యాలు పెంచుతూ ప్రత్యేక శ్రద్ధ కనబరిచినప్పుడే ఉపాధ్యాయుని యొక్క జీవితం సార్థకృతి పొందుతుందని కలెక్టర్ అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు బోధన మెలకువలతో విద్యార్థుల యొక్క స్థాయిని నిర్ధారించి వారికి ప్రత్యేక విద్యా బోధన చేయాలని అన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా విద్యా



శాఖ అధికారి డి.మాధవి, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ పిఎంషేక్, ఎంపిటిసి, గ్రామ సర్పంచ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం తదితరులున్నారు.

# అన్నదాతకు వాయుగుండం

## -వర్షం కురిస్తే వరి పొలాలకు ప్రమాదం

## -తుఫాను హెచ్చరికలతో రైతుల్లో ఆందోళన

***పరకాల-ప్రభాతవార్త:*** ఆరుకాలం కష్టంచి పండించిన పంట చేతికి అంది వచ్చే సమయానికి వాయుగుండం ప్రభావంతో వారి పంటపై ప్రభావం చూపెడు తుందని అన్నదాత పరిస్థితి ఆందోళన కలిగిస్తుంది. బంగాళఖాతంలో ఏర్పడిన వాయు గుండం నేపథ్యంలో అన్నదాత వెన్నులో మరో మారు వణుకు మొదలైంది.బుధవారానికి ఇది తుఫానుగా మారి ఈదురుగాలులలో పాటు భారీ వర్షాలు కురుస్తాయి అంటూ ప్రకటనలతో వరి పండిం చిన రైతులు భయందోళన చెందు తున్నారు. ఆరుగాలం చెమటోడ్చి పండించిన పంటలు చేతికి వచ్చే సమయానికి వాతా వరణంలో ఈ పెను మార్పులతో ఎలాంటి నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల కురిసిన వర్షాలకు వరి పైరు నేలకొరగడంతో పోలమంతా చాపలా కనిపి స్తోంది.పంట కోద్దామంటే వర్షాలు పడతా యేమోనని రైతులు ఆందోళన చెందు తున్నారు. నేలకొరిగిన వరి పంట వలన దిగుబడులు కూడా తగ్గే ఆస్కారం ఎక్కువగా ఉందని కంగారు పడుతున్నారు. ఇప్పటికే యంత్రాల ద్వారా నూర్చిన రైతులు ధానాన్ని రహదారులపై పోసి ఆరబెట్టుకుంటున్నారు.పరకాల మండలంలో వేల ఎకరాల్లో వరి సాగు చేయగా మండల పరిధిలోని గ్రామాల్లో మంచి దిగుబడులు వస్తాయని ఆశించిన రైతులకు ఆశ భంగం కలిగించే విధంగా ముంచు కొస్తున్న తుఫాను ఒకవైపు తుఫాను ప్రకటనలతో రైతుల వెన్నులో వణుకు పుట్టు కొస్తుంటే మరోవైపు ధాన్యం కొనుగోలు చేయ డానికి ప్రభుత్వం కేంద్రాలను ఏర్పాటు చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారని రైతులు పేర్కొంటున్నారు.దీంతో వేరేదారి లేక రైతులు ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయిస్తూ హడావుడిగా ధాన్యం విక్ర యించు కుంటున్నారు. ఇప్పటికైనా అధి కారులు స్పందించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.



# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

మొదటి పేజి తురువాయి..



శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహిం చకూడదని చెప్పారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు, ర్యాలీలు నిర్వహించ కకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు. అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు. ఈ చట్టం అమలులో ఉండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు. జన సంచారం, అనుమతి పత్రాలలో పేర్కొబడిన ప్రాంతాలలో మ్యూజిక్‌లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 31వ తేదీ వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపిఎస్ తెలిపారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** తకళ్లపెల్లి,గుల్లపేట ఐకెపి కొనుగోలు కేంద్రాలను సందర్శించడం జరిగింది.కొనుగోళ్లు వేగవంతం చేయాలని,త్వరితగతిన పూర్తి చేయాలని తెలియజేయడం జరిగింది.ఎపియం వి.గంగాధర్,సిసి.మంగ ఆయా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు,సిబ్బంది,రైతులు ఉన్నారు.ఇప్పటి వరకు 7 కొనుగోలు కేంద్రాలు (వంజరిపెల్లి,అంతర్గాం 1,నర్సింగాపూర్,వెల్దుర్తి,అంతర్గాం 2,మోరపల్లి,పోరండ్ల) పూర్తి స్థాయిలో క్లోజ్ చేయడం జరిగింది.

# కాలి నడకన కొండగట్టుకు

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ రెండవసారి శాసనసభ్యునిగా ఎన్నికైన సందర్భంగా కాలినడకన కొండగట్టు అంజన్న స్వామిని దర్శనం చేసుకొని మొక్కు తీర్చుకోవడం జరిగింది. కౌన్సిలర్స్ జుంబర్తి రాజ్‌కుమార్ గుర్రం రాము,చందపృథ్వీ,శివనూర్ అంజన్న, కిరణ్, నరేష్,రమేష్ పాల్గొన్నారు.



# అడ్లూరి గెలుపులో ముఖ్య భూమిక పోషించిన యాదవ యువనేత

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ గెలుపులో ఎండపల్లి మండలంలోని అంబారిపేట గ్రామానికి చెందిన యాదవ సంఘం యువనేత ఎలుక రాజు యాదవ్ ముఖ్య భూమిక పోషించాడు.గొర్రెల కాపర్ల సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న ఎలుక రాజుకు ధర్మపురి నియోజకవర్గంలోని యాదవ సామాజిక వర్గంతో పాటు,యువకులతో సత్సంబంధాలు కలిగి ఉన్నాడు.తనకున్న పరిచయాలను ఓట్లుగా మార్చి కాంగ్రెస్ పార్టీ వైపు మళ్లించడంలో చాకచక్యంగా వ్యవహరించాడు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే యాదవ కార్పొరేషన్ ఏర్పాటు,ఎస్ఎన్‌టి రిజర్వేషన్ పునరుద్దరణ చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చిన విషయాన్ని తన సామాజిక వర్గానికి లోతుగా అర్థమయ్యేలా వివరించి నియోజకవర్గంలో యాదవుల ఓట్లు 46 వేల పైచిలుకు ఉండగా సుమారుగా 35 వేల ఓట్లు కాంగ్రెస్‌పార్టీకి మళ్లించడంలో రాజు యాదవ్ సఫలీకృతుడయ్యాడు.తన గాడ్ ఫాధర్ (బాస్) సూచన మేరకు నియోజకవర్గంలోని కాంగ్రెస్‌పార్టీ శ్రేణులను,ఆయా మండలాల పార్టీ అధ్యక్షులను కలుపుకొని ప్రచారంలో తనదైన శైలిలో మార్కు రాజకీయం నడిపించారు.ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులను,యువకులను,తటస్తులను,కుల సంఘ నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేరే విధంగా ప్రోత్సాహనిచ్చాడు.ఒకానొక సమయంలో అడ్లూరికి ఓటు వేయాలని ఓటర్ల కాళ్లు సైతం మొక్కాడు.గత 15 ఏళ్లుగా ఓటమిపాలవుతున్న అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు ఈ ఎన్నికల్లో బాసటగా నిలిచి,అన్ని తానై గెలుపుకు దోహదపడిన ఎలుక రాజు యాదవ్‌ను ధర్మపురి శాసనసభ్యుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,వివిధ కుల సంఘాల నాయకులు, యువకులు,తదితరులు అభినం దిస్తున్నారు.

# జగిత్యాల వార్త

## మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించడం పట్ల సంబరాలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



మధ్యప్రదేశ్,ఛతీస్‌ఘడ్,రాజస్థాన్‌లలో భారతీయ జనతాపార్టీ విజయం సాధించడం పట్ల భారత్ సురక్ష సమితిలో మంగళవారం స్థానిక తహశీల్ చౌరస్తాలో టపాసులను పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా భారత్ సురక్ష సమితి నాయకులు మాట్లాడుతూ ప్రధాని మోడీ నాయకత్వంలో మూడు రాష్ట్రాల్లో ఘన విజయం సాధించిందని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు ఎసిఎస్ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం,బాసెట్టి ప్రభాకర్,మోటకాడి మోహన్‌రెడ్డి,లింగాల శ్రీకాంత్‌రావు,మదిషెట్టి మల్లేశం,బాశెట్టి దుబ్బరాజం,గధసు భూమన్న,నారేంధుల శ్రీనివాస్,లక్ష్మారెడ్డి,చుక్క అశోక్,ఎడమల వెంకన్న, సంపత్‌రావు,బోగ దేవన్న,మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్,కొట్టకుండ బాలన్న,రాములు,సిరిపురం గంగారాం,కొండల్‌రావు, బిట్టు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేసిన అందరికి కృతజ్ఞతలు

పెగడపల్లి - ప్రభాతవార్త :



ధర్మపురి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా అడ్లూరి లక్ష్మన్‌కుమార్ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్వర్యంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకొబడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు జవాబు దారితనంగా, పార్టీలకతీతంగా పారదర్శకత పాలను అందిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, నాయకులు ఓరుగల శ్రీనివాస్, చాట్ల విజయ భాస్కర్, గోగూరి సతీష్ రెడ్డి, కడారి తిరుపతి, తడగండ రాజు, ప్రవీన్ కుమార్, చాట్ల ప్రశాంత్, లింగంపెల్లి మహేష్, సత్యం, చెట్ల కిషన్, శ్రీరాం అంజయ్య, అమరేంధర్ రెడ్డి, రామ గౌడ్, వంశీధర్ రావు, శ్రీదర్ రావు, మల్యాల ఎల్లయ్య, కొత్తూరి విష్ణు, రమేష్, రాజేశం గౌడ్, బొడ్డు రమేష్, శ్రీను నాయక్, రమేష్ నాయక్, ఆడప తిరుపతి తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ గెలుపొందడం పట్ల సంబురాలు

చందుర్తి, ప్రభాతవార్త.



వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ 14,292 ఓట్ల మెజారిటితో గెలుపొందిన సందర్భంగా చందుర్తి మండలం ఎనగల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంగళవారం టపాసులు పేల్చి సంబురాలు జరిపారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఓటమి చెందినప్పటికీ కుంగకుండా ప్రజాక్షేత్రంలో ఉండి ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలుపొందడం శుభ పరిణామం అన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఏనుగంటి శంకర్ మాట్లాడుతూ వేములవాడ నియోజక వర్గంలో మొట్టమొదటిసారిగా బిసి నాయకుల్ని ఎమ్మెల్యేగా గెలిపించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లండే తిరుపతి, లండే సత్యం, వసంతం, లింగయ్య, పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చందుర్తి, ప్రభాతవార్త.

మల్లారం 132/33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌లో 33 కెవి మెంటెనెన్స్ (మరమ్మత్తులు) ఉన్నందున చందుర్తి మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో మర్రిగడ్డ, తిమ్మాపూర్, అలాగే బాబుసాయిపేట సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలు మర్రిగడ్డ, తిమ్మాపూర్, మూడపల్లి, అనంతపల్లి, ఆశిరెడ్డిపల్లి, జోగాపూర్, ఎనగల్, బండపల్లి, రామన్నపేట, నర్సింగాపూర్ గ్రామాల్లో మధ్యాహ్నం 12.30 నుంచి సాయంత్రం 5.30గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అన్నారు. అలాగే మల్యాల సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న మల్యాల, చెరువుకుంటపల్లి, చందుర్తిలో ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అన్నారు.

## ఓటమిపై సమీక్ష నిర్వహించిన జువ్వాడి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

గతనెల 30న జరిగిన శాసన సభ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు ఓటమి పాలవ్వడంతో అందుకుగల కారణాలను కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు మల్లాపూర్ మండల కే ంద్రంలో, మండలంలోని రాఘవపేటట గ్రామంలో కార్యకర్తలను మంగళవారం కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ ఆధికారంలోకి వచ్చిందని పార్లమెంట్ ఎన్నికలు స్థానిక సంస్థలైనటువంటి జడ్పిటిసి, ఎంపిటిసి,సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.



## శ్రీధర్‌బాబు విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

### -ఎంపీపీ ఆరెళ్ళి దేవక్క

రామగిరి-ప్రభాతవార్త



మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు భారీ మెజారిటీతో విజయం సాధించడానికి కృషిచేసిన రామగిరి మండల ప్రజలకు,కాంగ్రేస్ పార్టీ కుటుంబ సభ్యులకు,ప్రజా ప్రతినిధు లకు,ప్రతి ఒక్కరికి పేరుపేరున శిరస్సు వంచి పాదాబి వందనాలు తెలియ జేస్తున్నట్లు రామగిరి ఎంపీపీ ఆరెళ్ళి దేవక్క కొమురయ్య తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంథని ప్రజలు భారీ మెజారిటీ కట్టబెట్టడంతో శ్రీధర్‌బాబు ఐదవసారి ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్రంలో ఉన్నతమైన స్థానంలో ఉండడం మన ప్రాంతానికి గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు.గతంలో పీవీ నరసింహరావు ను మంథని ప్రజలు ఆదరించి ఎమ్మెల్యేగా నాలుగు సార్లు గెలిపిస్తే కాంగ్రేస్ పార్టీ అదిష్టానం ముఖ్యమంత్రిని చేసిందని.ఇప్పుడు శ్రీధర్‌బాబు కూడా ఉన్నత స్థానంలో ఉండబోతున్నారని ఈ ప్రాంత ప్రజలు గెలుపు సంబరాలు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు.

## ఇంటిని ఢీ కొట్టిన డిసిఎం వ్యాన్

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామ శివారులోని బబ్బిలి సాయమ్మకు చెందిన ఇంటిని సోమవారం రాత్రి డిసిఎం వ్యాను ఢీకొంది. స్థానికులు, ఎస్సై చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కెసిఆర్ తండా గ్రామంలోని వరిధాన్యం సంచుల లోడ్‌తో డిసిఎం వ్యాను కోరుట్ల మండలానికి బయలుదేరింది. ఈ క్రమంలో అతివేగంగా వస్తున్న డిసిఎం వ్యాను అదుపు తప్పి వెల్లుల్ల గ్రామ శివారులోని బబ్బిలి సాయమ్మ ఇంట్లోకి దూసుకెళ్ళింది. ఆ సమయంలో ఆ ఇంటిలోని రూంలో ఎవరూ లేకపోవడంతో ఇళ్ళు దెబ్బతింది. ఆ సమయంలో కుటుంబ సభ్యులు ఇంట్లోని హాల్‌లో నిద్రిస్తుండడంతో ఎలాంటి ప్రమాదం చోటుచేసుకోలేదు. ఇట్టి విషయం తెలుసుకున్న ఎస్సై చిరంజీవి సంఘటన స్థలం చేరుకుని పరిశీలించారు. జరిగిన ప్రమాదంపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని ఎస్సై తెలిపారు.

# పెద్దపల్లి ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం

**- ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతాం**
**- బిఎస్‌పి ఇన్‌ఛార్జి దాసరి ఉష**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

బహుజన్ సమాజ్ పార్టీపై నమ్మకంతో ఓటు వేసి ప్రజాస్వామ్య విలువల్ని మరింత పెంచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రజాక్షేత్రంలో గెలుపు, ఓటములు సహజమని బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి అసెంబ్లీ ఇన్‌ఛార్జి దాసరి ఉష అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా బిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. గత రెండున్న ఏళ్ల నుంచి బహుజన గొంతుకగా బిఎస్‌పికి కొత్త ఆశలు రేకెత్తించిన పెద్దపల్లి ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. బిఎస్‌పి నాయకులకు, కార్యకర్తలకు, మహిళలకు, శ్రేయోభిలాషులు నిరుత్సాహ పడవద్దని అన్నారు. ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకొని రాబోయే రోజుల్లో పార్టీని బలోపేతం చేసి, విజయం దిశగా సాధించేందుకు శ్రేణులను సిద్ధం చేస్తామని అన్నారు. పెద్ద పల్లి ప్రాంత ప్రజలకు తాను ఇక్కడే ఉంటానని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరం తరం పోరా డుతూ ఎంతటి త్యాగా నికైనా సిద్ధమ వుతు న్నారు. ఏదైతే బిఎస్‌పి మెని ఫెస్టోలో పొందు పరిచిన హా మీల పరిష్కారానికి ప్రభుత్వంతో పోరా టం చేస్తామని అన్నారు. ఈ కార్యక్ర మంలో బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు గొట్టె రాజు, జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్, అసెంబ్లీ అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు రామిల్ల శారద, పెద్దపల్లి మాజీ జడ్పిటిసి ఈర్ల కొమురయ్య, పెద్దపల్లి జడ్పిటిసి బండారి రామ్మూర్తి, బొంకూరి సురేందర్ సన్నీ, రాజం మహంత కృష్ణ యాదవ్, సాబీర్ ఖాన్, మర్రిపల్లి సతీష్, బిసి సంక్షేమ సంఘం మహిళారాష్ట్ర అధ్యక్షురాలు సిరవేన స్వప్న ముదిరాజ్, మండల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులున్నారు.



## జనక్ నాయకత్వంలో వేసిన కమిటీలే అసలైనవి

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవ రెడ్డి, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో యూనియన్‌లో వేసిన కమిటీలో అసలైనవని యూనియన్ ముఖ్య నాయకులు అన్నారు. ఐఎన్‌టియుసి ఆర్జీ 1 వైస్ ప్రెసిడెంట్ సదానందం అధ్యక్షతన గోదావరిఖనిలోని జనక్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంగళవారం నాయకులు మాట్లాడారు. సోమవారం రాత్రి ఐఎన్‌టియుసి సభ్యత్వం కూడా లేని పెంచాల తిరుపతి, కొందరు వ్యక్తులు ఐఎన్‌టియుసి ఆర్జీ 1 కమిటీ పేరిట సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని, ఆ కమిటీకి ఐఎన్‌టియుసికి ఎలాంటి సంబంధం లేదని, ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవ రెడ్డి, సెక్రటరీ జనరల జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్‌టియుసి రిజిస్టర్ నెంబర్ 2064 మాత్రమే అని కార్మికులు ఎలాంటి అయోమయానికి గురి కావద్దని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వంగ లక్ష్మిపతి గౌడ్, ఆరేపల్లి శ్రీనివాస్, సాగర్, జగన్మోహన్, గాదె సంపత్, నర్సయ్య, చారి, గణపతి దామోదర్, చంద్ర రెడ్డి, కుమారస్వామి, రాజయ్య, పృథ్వీ, సోమేష్, గడ్డం వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## 25 సంవత్సరాల ప్రజా పోరాటానికి తీర్పు 50వేల పైచిలుకు ఓట్లు



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

రామగుండం ఎమ్మెల్యేగా మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ విజయం సాధించడం పట్ల జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సొప్పదండి దుర్గాప్రసాద్ హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు జరిపారు. మంగళవారం యైటింక్లయిన్‌కాలనీలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 సంవత్సరాల ప్రజా పోరాటానికి తీర్పు 50వేల పైచిలుకు ఓట్లు అని, ప్రజా క్షేత్రంలో పలుమార్లు ఓటమి చవి చూసిన ఉన్న ఊరు కన్న తల్లిని మరవద్దని పదవీలో ఉన్న లేకున్నా రామగుండం నియోజక వర్గ ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన నేను ఉన్నాను అని ముందు ఉండి ప్రజల పక్షాన ప్రజా గొంతుకైన మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించిన రామగుండం నియోజక వర్గ ప్రజలకు, గెలుపులో భాగస్వామ్యులైన యైటింక్లయిన్‌కాలనీజిమ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రామగుండం యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రాజేందర్, నాయకులు నహీం, కుమార్, సతీష్, విజయ్ తదితరులున్నారు.

## రాష్ట్ర పాఠశాల క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక

**- మండల విద్యాధికారి సురేంద్ర కుమార్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

డిసెంబర్ 4వ తేదీన కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా పాఠశాలల అథ్లెటిక్స్ ఎంపిక పోటీల్లో పాల్గొన్న పెద్దపల్లి పట్టణ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన క్రీడాకారులు సిహెచ్.మనోజ్ వంద మీటర్ల హార్డిల్స్ పరుగు పందెంలో సిల్వర్ మెడల్ సాధించి, ఈ నెల 7వ తేదీన హన్మకొండలో జరిగే రాష్ట్ర పాఠశాలల క్రీడా పోటీలకు ఎంపికయ్యాడు. అదే పాఠశాలకు చెందిన తాజ్ బేక్ హామర్ త్రో విభాగంలో కాంస్య పథకం సాధించాడు. పథకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి సురేంద్ర కుమార్, సిఆర్‌పి వెంకటేష్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.



# పెద్దపల్లి వార్త

## కాంగ్రెస్ మహిళా లీగల్ సెల్ సంబురాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ విజయం సాధించడం పట్ల కాంగ్రెస్ మహిళా లీగల్ సెల్ కన్వీనర్ గాదె శ్రీలత పటేల్ ఆధ్వర్యంలో సంబురాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో జరిగిన ఈ సంబురాల్లో భాగంగా కేక్ కట్ చేసి, పంచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ లీగల్ సెల్ జనరల్ సెక్రటరీ ఈదుల జానకి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు చందాల శైలజ, ప్రసన్న, జ్యోతి, శ్రీలత, భారతి, చౌహాన్, పల్లవి, ప్రవళిక, రమ్యకృష్ణ, అంజలి, సుజాత తదితర మహిళా న్యాయవాదులు, అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గోదావరి హారతి ఏర్పాట్ల పరిశీలన

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని గోదావరి తీరాన సమ్మక్క సారలమ్మ జాతర ఘాట్ల వద్ద నేడు బుధవారం సాయంత్రం నిర్వహించనున్న గోదావరి హారతి కార్యక్రమానికి సంబంధించి మున్సిపల్ సూపర్ వైజర్ బండారి రవి వారి సిబ్బందిచే నది తీరాన చదును చేసి, చెత్తా చెదారం తొలగించి భక్తుల కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏర్పాట్లను గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కో కన్వీనర్ క్యాతం వెంకట రమణతోపాటు పల్లెర్ల చంద్రమౌళి, గందెశ్రీ వీరేశం, తాటిపల్లి వెంకన్న, గజ్జెల్లి వెంకటేవ్వర్లు తదితరులు పరిశీలించారు. మహాహారతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి, గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మివాణి హాజరు కానున్నారని తెలిపారు. ఈ మహత్తర కార్యక్రమంలో పాల్గొని గోదావరి మాత ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

## బద్ది పోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరా జేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మంగళ వారం భక్తులు పోటెత్తారు. అమ్మ వారికి బోనాలు సమర్పిం చేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమరన్పించుకున్నారు. బద్ది పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.

## ఆలయ అభివృద్ధికి లింగాయత్ వితరణ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలో శ్రీ మహంకాళీ మహాలక్ష్మి భూలక్ష్మి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా ఆలయ అభివృద్ధికి మండల కేంద్రానికి చెందిన లింగాయత్‌వితరణగా మంగళవారం రూ. 11111లను అందచేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు మల్లుగారి నర్సాగౌడ్‌లను ఇట్టి నగదును అందించారు. కార్యక్రమంలో లింగాయత్‌కు చెందిన శంకర్, పత్తి స్వామిరాజులతో పాటు పలువురు పాల్గొన్నారు.



# శరణుఘోశతో మారుమోగిన అల్ఫోర్స్

- వైభవోపేతంగా మహాపడిపూజ

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** అయ్యప్ప మహాపడిపూజ మహోత్సవం మహోన్నతమైనదని, మహిమానిత్వమైనదని, తద్వారా సకల పాపాల నుండి విముక్తులమౌతామని, మానవజన్మను పునీతం చేస్తామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ మేన్యాంపస్ ప్రాంగణంలో చక్రవర్తుల పురుషోతమాచార్యులు గురుస్వామి( గూడెం స్వామి) మార్గదర్శకమున శాస్త్రోంగా వేద మంత్రాల మధ్య పదునెట్టంబడి పూజను సాంప్రదాయంగా జ్యోతి ప్రజ్వలనతో శ్రీ మహా గణపతికి పూజను నిర్వహించి దేదీప్యమానంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అయ్యప్ప మహాపడి పూజ చేయడం పూర్వ జన్మ సుకృతమని, ఎన్నో ఆటంకాలను తొలగించి సర్వశుభాలను పొందడానికై మార్గాన్ని సుగమం చేస్తుందని తెలుపుతూ. మహాదేవుని పుత్రుడైన హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడు పుష్కలంగా పొందడానికై వారి కార్యాలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఆచరించి జీవనాన్ని ఆటకం లేకుండా కొనసాగించడానికై దోహద పడుతుందని చెప్పారు. అంతటి మహిమ గల స్వామి యొక్క ఆశీస్సులను విశేషంగా సమాజాభివృద్ధికై విశ్వ శ్రేయస్సుకై పలు కార్యక్రమాలను ఆధ్యాత్మిక చింతనతో చేపడుతూ ముందుకు కొనసాగుతున్నామని చెప్పారు. విశేషంగా విద్యార్థుల యొక్క విద్యాభివృద్ధి ప్రత్యక్షంగా వివిధ ఫలితాల రూపంలో కనబడుతుందని చెప్పారు. మహాపడి పూజలో భాగంగా శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారికి విశేషంగా వివిధ రకాల పుష్పాలతో, సుగంధ ద్రవ్యాలతో, విశేషంగా ఫల పంచామృతాలతో, పంబ్లరసాలతో స్వామియే శరణం అయ్యప్ప శరణుఘోష మధ్య వైభోపేతంగా నిర్వహించబడిన పూజా కార్యక్రమంలో గురుస్వామి వారి ఆశీస్సులు అందరికీ అందజేయడం జరిగిందని చెప్పారు. చక్రవర్తుల పురుషోతమాచార్యులు గురుస్వామి(గూడెం స్వామి) మాట్లాడుతూ.. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ విద్యార్థుల్లో విద్యతో పాటు ఆధ్యాత్మికతను



పెంపొందిస్తున్నారని తెలిపారు. అలాగే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేయడం ద్వారా తప్పనిసరిగా విశేష ఫలితాలు పొందగలుగుతామని తెలుపుతూ. శబరిమల్లో నిర్వహించబడే పూజా విధానాన్ని ఈ ప్రాంగణంలో కూడా అవలంభించి పదునెటంబడి పూజను విశేషంగా విద్యుత్కాంతుల నడుమ భక్తుల కోలాహలం నడుమ స్వామివారి శరణుఘోశ మధ్య నిర్వహించడం చాలా శ్రేయస్సు కరమైనదని తెలుపుతూ కరీంనగర్ భక్త బృందానికి స్వామివారి యొక్క ఆశీసులు ఎల్లప్పుడు విశేషంగా ఉండాలని ఆశీర్వదించారు. నరేంద్ర రెడ్డి భవిష్యత్‌లో మరిన్ని పూజలను విశేషంగా నిర్వహించబడి ఆధ్యాత్మిక చింతనకు మారుపేరుగా ఉండాలని ఆకాంక్షించారు. వేడుకల్లో భాగంగా పలు దీక్షాపరులు ఆలపించిన అయ్యప్ప గేయాలు, ప్రత్యేకంగా దిగు దిగు నాగ నాగన్న, శబరికొండల్లో వెలసిన అయ్యప్ప, ధర్మశాస్త్ర సన్నిధిల్లో కొలువైన అయ్యప్ప గేయాలు చాలా అలరింపచేసాయి. దీక్షాపరులు చేసిన నృత్యాలతో ఉత్సాహం రెట్టింపైనది. అనంతరం విచ్చేసిన దీక్షాపరులకు అల్పాను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సుమారు 400 మంది అయ్యప్ప దీక్షా పరులు, పాఠశాలల, కళాశాలల సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## డ్రోన్ల వినియోగంపై నిషేదాజ్ఞలు

- కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపిఎస్

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో భద్రత కారణాల దృష్ట్యా పారాగ్లైడర్స్, రిమోట్ కంట్రోల్ డోన్స్, రిమోట్ కంట్రోల్ మైక్రోలైట్ ఎయిర్ క్రాఫ్ట్ ల వినియోగాన్ని నిషేధించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిషేదాజ్ఞలు ఈనెల 31వ తేదీ వరకు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. పైన పేర్కొన్న సాంకేతిక పరికరాలను ఈ మధ్యకాలంలో వివాహాది శుభకార్యాలు, వివిధ కార్యక్రమాల సందర్భంగా వినియోగించబడుతున్నాయని తెలిపారు. ఉగ్రవాదులు, అసాంఘీకశక్తులు వీటిని వినియోగించే అవకాశాలు ఉండటంతో సదరు సాంకేతిక పరికరాల వినియోగాన్ని నిషేధించడం జరిగిందని చెప్పారు. ఎవరైనా వినియోగించదలచినట్లయితే సంబంధిత పోలీసుల అనుమతి తీసుకోవాలని, అనుమతి తీసుకున్నట్లయితే ఆ మేరకు భద్రతావరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ మేరకు సంబంధిత పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనలను ఉల్లఘించిన వారిపై ఐపిసి సెక్షన్ 188 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.


## పారమిత పాఠశాలలో ఘనంగా స్కౌట్స్, గైడ్స్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** మంగళవారం కరీంనగర్ మంకమ్మతోటలోని పారమిత పాఠశాలలో స్కౌట్స్, గైడ్స్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా స్కౌట్స్, గైడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. ఈ వేడుకలను పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ పతాక ఆవిష్కరణ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు చేసిన కవాతు అందరిని ఆకర్షించింది. అదే విధంగా స్కౌట్స్, గైడ్స్ పిల్లలకు ఆవిర్భావ దినోత్సవ స్కార్ప్, బ్యాడ్జలను పారమిత పాఠశాల డైరెక్టర్స్ వినోదరావు, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్కౌట్, గైడ్ అసోసియేషన్ జిల్లా అధికారులను గైడ్ కెప్టెన్, స్కౌట్స్ మాస్టర్లను, విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు అభినందించారు. విద్యార్థులు చేసిన వివిధ విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవిత, స్కౌట్స్, గైడ్స్ కార్యదర్శి కంకణాల రాంరెడ్డి,



గైడ్ కెప్టెన్ రజిత, స్కౌట్స్ మాస్టర్స్ రాజశేఖర్, నాగరాజు, శ్రీను నాయక్, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను కలిసిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** కోరుట్ల ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన డా.కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావులు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును మంగళవారం హైదరాబాద్‌లోని కెసిఆర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చినందుకు డా.కల్వకుంట్ల సంజయ్ కెసిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కేజీబీవీని సందర్శించిన జిల్లా ప్యానల్ కమిటీ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీబీవీ కళాశాలను జిల్లా ప్యానల్ కమిటీ మంగళవారం సందర్శించారు. పాఠశాల మరియు కళాశాల తరగతుల నిర్వహణ, ప్రధానోపాధ్యాయ 2023-24 సంవత్సరములను సంబంధించిన పాఠ్యాంశ బోధన, తరగతుల నిర్వహణ, వసతిగృహ నిర్వహణ గత సంవత్సరం సాధించిన పాఠ్యాంశ బోధన, తరగతుల నిర్వహణ సాధించిన ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల పాఠ్యాంశ బోధనలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉన్నతి మరియు, ఉక్య బోధనకు సంబంధించిన రికార్డ్స్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ ఉన్నతాధికారి రమేష్ , జిల్లా సెక్టోరియల్ అధికారి పద్మజ, ప్యానల్ కమిటీ లీడర్ మనోహర్‌రెడ్డి, కేజీబీవీ స్పెషల్ అధికారి వసంత, దమ్మన్నపేట ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్, ఉపాధ్యాయులు సుమలత, పావని రేణుక, హరీష్, మనోహర్, చంటిబాబు, సరేందర్, మమత, రాములుతో పాటు పలువురు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ మహంకాళీ మహాలక్ష్మి భూలక్ష్మి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

### మూడు రోజుల పాటు ఉత్సవాలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** గంభీరావుపేట మండల కేంద్రంలో శ్రీ మహంకాళీ మహాలక్ష్మి భూలక్ష్మి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా జరుగుతున్నాయి, మంగళవారం గణపతి పూజ, పుణ్యావచనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పురోహితుడు రాచర్ల పార్థసారథి శర్మలతో పాటు వేద బ్రహ్మణుల మంత్రోచ్ఛరణలతో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు ప్రతిష్ఠ ఉత్సవాలు జరుగనున్నాయి. పెద్ద ఎత్తున భక్తులు విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఆలయ కమిటి అధ్యక్షులు మల్లుగారి నర్సాగౌడ్ దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.



## రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్న బండలింగాపూర్ విద్యార్థి

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :** మెట్‌పల్లి మండలంలోని బండలింగాపూర్ గ్రామానికి చెందిన మానుల ప్రశాంత్ కొడుకు మానుల శ్రీతేజ్ కరీంనగర్‌లోని పారమిత్ హైస్కూల్‌లో చదువుతున్నాడు. ఇటీవల నిర్వహించిన జగిత్యాల జిల్లా బాస్కెట్ బాల్ అండర్ 14లో కెప్టెన్‌గా ఎన్నికైనట్లు కుటుంబ సభ్యులు మంగళవారం తెలిపారు. అలాగే జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న పోటీకి ఈనెల 8న పాల్గొననున్నట్లు తెలిపారు. కాగా మానుల శ్రీతేజ్‌కి జిల్లా స్థాయి స్పోర్ట్ అథారిటి తరుపున శుభాకాంక్షలు తెలియజేశారు.



# కనగర్తి సర్పంచ్ అత్తను హత్య చేసిన వ్యక్తి అరెస్ట్..

**హత్య కేసు వివరాలు వెల్లడించిన ఏసిపి జీవన్ రెడ్డి..**

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఇల్లందకుంట మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన మట్ట లచ్చవ్వను హత్య చేసిన రామంచ కుమారస్వామిని 24 గంటల లోపే అరెస్టు చేసి పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు హుజురాబాద్ ఏసిపి జీవన్ రెడ్డి తెలిపారు. జమ్మికుంట రూరల్ పోలీస్ స్టేషన్ లో రూరల్ సిఐ కిషోర్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి జీవన్ రెడ్డి హత్య కేసు వివరాలు వెల్లడించారు. నిందితుడు రామంచ కుమారస్వామికి దామెర మండలం ల్యాదల్ల గ్రామానికి చెందిన యువతితో గత కొన్ని నెలకితం వివాహం జరిగిందని తెలిపారు. కొన్ని రోజుల పాటు సజావుగా సాగిన వారి కాపురంలో కుమారస్వామి తాగుడుకు బానిసై భార్య భర్తల మధ్య మనస్పర్థలు ఏర్పడి భార్య పుట్టింటికి వెళ్ళిపోయింది. భార్యను కాపురానికి రావాలని కోరగా అతనిపై నమ్మకం లేదని పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ చేసుకున్న తర్వాత వస్తానని తెలపడంతో పెద్దమనుషుల వద్దకు వెళ్ళి పంచాయతీకి రావాలని కోరడంతో కుమారస్వామి పై పెద్ద మనుషులకు నమ్మకం లేకపోవడంతో ఎవరు పంచాయతీ కి వెళ్ళలేదు. సర్పంచ్ భర్త వాసుదేవ రెడ్డి వద్దకు వెళ్ళి పంచాయతీ కి రావాలని కోరడంతో ఆయన ఇది మీ కుటుంబ సమస్య అని మీరే పరిష్కరించుకోవాలని అనడంతో ఆయనపై వారి కుటుంబం పై కక్ష్య పెంచుకుని వారిని హత్య చేయాలని పతకం పన్నినట్లు ఆయన తెలిపారు. పథకం ప్రకారం జమ్మికుంటలోని మార్కెట్ లో పత్తి కొనుగోలు చేసి వారిని హత్య చేయాలని గ్రామపంచాయతీ వద్దకు వెళ్ళి గ్రామపంచాయతీ తలుపులకు నిప్పంటించి అక్కడి నుండి సర్పంచ్ ఇంటి వద్దకు వెళ్ళి సర్పంచ్ లేకపోవడంతో సర్పంచ్ అత్త లచ్చవ్వ ఇంటి ముందు కూర్చుని ఉండడంతో ఆమెపై కత్తితో దాడి చేసి విచక్షణారహితంగా కడుపులో నాలుగు కత్తిపోట్లు పొడిచి హత్య చేసినట్లు ఏసిపి తెలిపారు. హత్య చేసిన వ్యక్తిని హత్యకు ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నారు. హత్య కేసును సమగ్రంగా విచారించి హత్య చేసిన కుమారస్వామి పై 436, 307, 302 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. హత్య జరిగిన 24 గంటల్లలోపే హత్య కేసులు చేదించిన సిఐ కిషోర్, ఎస్ఐ రాజ్ కుమార్, పోలీస్ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ సమావేశంలో ఏసిపి జీవన్ రెడ్డి తో పాటు జమ్మికుంట రూరల్ సిఐ కిషోర్, ఇల్లందకుంట ఎస్ఐ రాజ్ కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రతను అలవర్చుకుంటే విద్యారంగంలో రాణించవచ్చు

**- వ్యక్తిత్వ వికాస నిపుణులు బొట్ల రామస్వామి**

చొప్పదండి ప్రభాతవార్త:



విద్యార్థులు విద్యారంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే ఏకగ్రతను అలవర్చుకుంటే సాధ్యమవుతుందని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు బొట్ల రామస్వామి అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాలలో ప్రిన్సిపాల్ ఎల్. స్వాతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం అవగాహాన సమావేశంలో వారు పాల్గోని మాట్లాడారు. ఉపాధ్యాయులు తమకు విద్యను అందిస్తున్నప్పుడు చెప్పే పాఠం ఏకగ్రతతో ఏలాంటి ఆలోచన మనసులో లేకుండా వింటే సులువుగా అర్థం అవుతుందని అన్నారు. కొందరు విద్యార్థులు పరీక్షలు అంటే భయపడుతారని ఆ భయంతోనే చదువుకున్న విషయాలను మర్చిపోతారని తెలిపారు. ప్రతి విషయాన్ని భయంతో కాకుండా ఆలోచనతో వివేకంతో విజ్ఞానంతో సానుకులంగా ఆలోచించి ముందడుగు వేస్తే భవిష్యత్తుకు బంగారుబాటలు వేసుకుంటారని సూచించారు. నేర్చుకోవాలనే కుతుహలం ఉంటే తప్పకుండా సాధిస్తారని తెలిపారు. నేటి పోటి ప్రపంచంలో విద్యార్థులు ఉన్నతశిఖరాలను చేరుకోవాలంటే కష్టంతో కాకుండా, ఇష్టంతో చదువును నేర్చుకోవాలని సూచించారు. విద్యార్థి ఉపాధ్యాయులు చెప్పే విషయాలను నేర్చుకుని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పేరును తీసుకురావాలని అన్నారు. సమయాన్ని వృధా చేయవద్దని గడిచిన కాలం తిరిగి సంపాదించలేమని సూచించారు. ప్రతి విద్యార్థి పకడ్బందిగా ప్రణాళికను ఏర్పాటు చేసుకుని ముందుకు వెళితే రాష్ట్రస్థాయిలో, జాతీయ స్థాయిలో గుర్తింపును పొందుతారని అన్నారు. విద్యతోపాటు అన్ని రంగాలలో ముందుండాలని కోరారు. విద్యార్థులు 10 జిపిఏ సాధించాలనే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ముందుకు వెళితే విజయాన్ని పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల వైస్ ప్రిన్సిపాల్లు అలివేలు, దీప్తి పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో బీఆర్ఎస్ కార్యకర్త హఠన్మరణం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఆవునూరి దేవయ్య (46) మంగళవారం గుండెపోటుతో హఠన్మరణం చెందాడు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో బీఆర్ఎస్ పార్టీకి మెజార్టీ స్థానాలు రాకపోవడంలో ఫలితాలు వెలువడిన నుండి మనస్థాపం చెందుతుం దేవారని, వెలువడిన ఫలితాలు జీర్ణించుకోలేక ఆకస్మాత్తుగా నొప్పి రావడంలో ఆస్పత్రికి తీసుకెళ్లినప్పటికి ఫలితం లేకపోయింది. మృతునికి భార్య నర్సవ్వ, ముగ్గురు కుమారులు పరుశరాం, గణేష్, రాజులు ఉన్నారు.

# మల్లుపల్లిలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

రాష్ట్రంలో మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ సాధించడాన్ని హర్షిస్తు గంభీరావుపేట మండలం మల్లుపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరాఠి రాజు ఆధ్వర్యంలో టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను గడప గడపకు ప్రజాస్వామ్య పద్ధతిలో చేరేలా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ స్వరాజ్యం తీసుకవస్తామన్నారు. ఇట్టి కార్యక్రమంలో నాయకులు కిషన్, వెంకటేష్, ప్రసాద్, అరుణ్, తిరుపతి, మహేష్, రఘులతో పాటు పలువురు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## ప్రపంచ నేల దినోత్సవ వేడుకలు..

**-కెవికెలో అవగాహన సదస్సు**

జమ్మికుంట, ప్రభాత వార్త:




ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో రైతులకు, వ్యవసాయ అధ్యయన విద్యార్థులకు, పెస్టిసైడ్స్ షాప్స్ డీలర్లకి సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. కృషి విజ్ఞాన కేంద్రంలోని ఏర్పాటు చేసిన ప్రపంచ నేల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సి. చేరాలు పరిశోధన సంచాలకులు వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ డాక్టర్ సి. చేరాలు మాట్లాడుతూ నేల ఆరోగ్యం కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మన భవిష్యత్ తరాలు పూర్తి ఆరోగ్యంగా ఉండాలంటే నేల బాగుండాలని, ప్రస్తుత వాతావరణం అనుకూలంగా ఉండాలన్న సేంద్రియ పద్ధతులను పాటించాలని కోరారు. కెవికె సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ... నేల ఆరోగ్యం బాగుంటేనే మనిషి ఆరోగ్యం బాగుంటుందని, భూమాతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా కాపాడుకోవాలని భవిష్యత్ తరాలకు మంచి వాతావరణం ఇవ్వాలని కోరారు. అనంతరం సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్ మాట్లాడుతూ.... నేల పరీక్షలకు తక్కువ సమయంలో ఉపయోగపడే కిట్టు ఏ విధంగా పనిచేస్తుందో ఏ విధంగా భూసార పరీక్షలు చేసుకోవాలో హాజరైన రైతులకు, మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారందరితో నేల దినోత్సవం సందర్భంగా అందరితో ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమానికి మహిళా రైతులు, డీలర్స్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, కెవికె శాస్త్రవేత్తలు, సిబ్బంది, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు సుమారుగా 150 మంది పాల్గొన్నారు.

## కమలాపూర్ లో గ్యాస్ సిలిండర్ లీక్... అగ్ని ప్రమాదం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన శనిగరపు రమేష్ ఇంట్లో మంగళవారం ఉదయం వంట చేస్తుండగా గ్యాస్ లీక్ అయ్యి భారీ మంటలు చెలరేగాయి. ఇంట్లోని ఫ్రిడ్జ్, మిక్సీ, బియ్యం, నిత్యవసర వస్తువులు దగ్ధం కావడంతో ఆవేదన చెందారు. గంట సేపటి వరకు ఇల్లంతా మంటలు చెలరేగాయి. కాలనీ మొత్తం భయాందోళనకు గురి అయ్యారు. కాలనీకి చెందిన యువకులు శ్రమించి సిలిండర్ ను చాకచాక్యంగా బయటకు తీసుకువచ్చి గ్యాస్ను ఆఫ్ చేసి సిలిండర్ ను బయటికి తీసుకొచ్చారు. ఎవరికి ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో కాలనీ వాసులు ఊపిరి పీల్చుకున్నారు. దాదాపు 50వేల రూపాయల ఆస్తినష్టం జరిగింది. దీనిపై స్థానిక అధికారులు స్పందించి నష్టం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబాన్ని ఆదుకుని అండగా నిలవాలని స్థానికులు కోరుతున్నారు.



# బహుజన వాదాన్ని పట్టించుకోని మంథని నియోజకవర్గం ప్రజలు

**- శ్రీదర్‌బాబు వెన్నంటి నిలిచిన ఓటర్లు**

మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాలుగా బహుజనవాదాన్ని విపరీతంగా ప్రాచుర్యంలోకి తీసుకవచ్చిన బిఆర్‌ఎస్ నాయకులు బహుజన వాదంపైన తప్పకుండా విజయం సాధిస్తామని భావించగా ప్రజలు మాత్రం బహుజన వాదాన్ని పెద్దగా పట్టించుకోకుండా కాంగ్రెస్ పార్టీ శ్రీధర్‌బాబుకు మద్దతు తెలుపుతూ భారీ మోజార్టీతో విజయాన్ని అందించారు. నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ నాయకుడు జడ్పీ చైర్మన్ పుట్ట మదు గత మూడుసంవత్సరాల నుండి బహుజన వాదాన్ని ఎంచుకుని తనదైన శైలిలో ప్రచారాన్ని నిర్వహించటంతోపాటు పలు సందర్భాల్లో వివిధ సందర్భాల్లో బహుజన నాయకులతో పెద్దఎత్తున సభలు నిర్వహించారు. అంతే కాకుండా మంథని నియోజకవర్గంలో మహానీయుల విగ్రహాలపేరుతో బహుజనులను ఏకం చేసేవిధ:గా సమావేశాలు నిర్వహించారు. బహుజనులు తలుచుకుంటే ఏదైన సాధించవచ్చునని ప్రజలు వివరించారు. నియోజకవర్గంలో ఎక్కువ సంఖ్యలో ఉన్న బహుజనులను కొద్ది సంఖ్యలో ఉన్న బ్రాహ్మణులు పాలిస్తున్నారని బహుజనులపైన బ్రాహ్మణు పెత్తనాన్ని అంతమొందించాలని అనేక పర్యాయాలు పుట్ట మధు ప్రజలకు పిలుపునివ్వటం విశేషం. కాని నియోజకవర్గం ప్రజలు మాత్రం బహుజన



వాదాన్ని పెద్దగా పట్టించుకోకపోవటంతో పాటు కాంగ్రెస్‌పార్టీ శ్రీధర్‌బాబును నమ్ముకుని అతనికే మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ శ్రీధర్‌బాబు ద్వారనే నియోజకవర్గంలోని బహుజనులకు న్యాయం జరుగుతుందని మంథని నియోజకవర్గం ప్రజలు నమ్మి అండగా నిలిచారు. నియోజకవర్గంలో బిసి,, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన వారు అధికంగా ఉండటంతో బిఆర్‌ఎస్ నాయకుడు బహుజనవాదాన్ని ముందుకు తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయింది.

# బిఆర్‌ఎస్ పార్టీకి ఏకపక్షంగా వత్తాసు పలికిన అధికారులు బదిలీపై వెళ్లండి

**- ఎన్నికల సమయంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు**

**- డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్**

మంథని - ప్రబాతవార్త



మంథని పట్టణంలో గత పది సంవత్సరాలు అధికార బిఆర్‌ఎస్ పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతూ కాంగ్రెస్ పారీకి చెందిన వారిని అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసిన వివిధ శాఖల అధికారులు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడక ముందే వారు ఇతర ప్రాంతాలకు బదిలీపైన వెళ్లిపోవాలని ఇక్కడే ఉంటే వారు ప్రజలను ఏవిధంగా ఇబ్బందులకు గురిచేసి అవినీతికి పాల్పడ్డారో అన్ని బయటకు వస్తాయని అదేవిధంగా ఎన్నికల సమయంలో అధికారులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేశారని పెద్దపల్లి జిల్లా డిసిసి అధికార ప్రతినిధి డివిజన్ మీడియా ఇంఛార్జి ఇనుముల సతీష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంథని నియోజకవర్గంతో పాటు మంథని పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధిక మోజార్టీని అందించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో అధికార బిఆర్‌ఎస్ పార్టీ అరాచ కాలకు అధికారులు వత్తాసు పలికారని వీరిలో ప్రభుత్వ శాఖలైన పోలీస్, పంచాయితీ రాజ్, రెవెన్యూ,ఆట్‌అండ్‌బి, ఇరిగేషన్, మున్సిపాలిటీ తదితర శాఖలకు చెందిన అధికారులు ఉన్నారని వారు కాం గ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందే ఇక్కడి నుండి వెళ్లిపోతే బాగుటుందన్నారు. లేని పక్షంలో వారు చేసిన అవినీతి అక్రమాలు ప్రజలముందు, ప్రభుత్వం ముందు అధారలతో ఉంచుతామన్నారు. అదేవిదంగా అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణలో అధికార యంత్రాంగం పూర్తి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేవిధంగా వ్యవహరించిందని ఆరోపించారు. ఓటుహక్కును సక్రమంగా వినియోగించుకునే వీలు లేకుండా అధికార యంత్రాంగం అనేక లోటుపాట్లతో వ్యవహిరించిందన్నారు. పోలింగ్ సమయంలో 1000నుండి 1500 ఓటర్లు ఉన్న పోలింగ్ బూత్‌లో కనీస సౌకర్యాలు అయిన తాగునీటికి ఏర్పాట్లు చేయలేదని దివ్యాంగులకు రా ్యంపు నిర్మాణం అవసరమైన మేర ట్రైసైకిళ్లను ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. ఎన్నికల నిర్వాహణ కోసం ఎన్నికల కమీషన్ విడుదల చేసిన నిధులను పూర్తిస్థాయిలో ఖర్చుచేయకుండానే అదికార యంత్రాంగం ఎన్నికల ప్రక్రియను ముగించిందని ఆయన ఆరోపించారు. అధికారులు కాంగ్రెస్ పార్టీకి మోజార్టీ ఓట్లు వస్తున్నాయనే ఉద్దేశంలో పోలింగ్‌కు రెండు రోజుల ముందు పోలింగ్‌బూత్‌ల వద్ద భధ్రత ఏర్పాట్లు చేయకుండా కేవలం ఒక పోలీసును నియమించి నిర్లక్ష్యం చాటుకున్నారని ఆయన పేర్కొన్నారు. అధికారులు, అధికార బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఎన్ని అవాంతరాలు సృష్టించిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబును ప్రజలు అక్కున చేర్చుకుని ఘన విజయం అందించిన నియోజకవర్గం ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# సిద్ధి వినాయకుడి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

వేములవాడ, ప్రభాతవార్త.



హైదరాబాద్ గచ్చిబౌలిలో ఉన్న సిద్ధి వినాయక ఆలయంలో సోమవారం వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో కొలువుదీరిన విఘ్నేశ్వరుడు, హనుమాన్ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. వేములవాడ ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. అనంతరం అర్చకులు వారిని ఆశీర్వదించి, స్వామివారి చిత్ర పటం, ప్రసాదం అందజేశారు.

# పోస్టర్ మేకింగ్, డిబేట్ పోటీల్లో గాయత్రి విద్యార్థినీల ప్రతిభ

పెద్దపల్లి, ప్రభాతవార్త.




వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా జిల్లా ఆరోగ్య శాఖ వారు ఎయిడ్స్‌పై అవగాహన, నియంత్రణపై డిబేట్, పోస్టర్ మేకింగ్ పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. దీంట్లో గాయత్రి డిగ్రీ, పిజి కళాశాలకు చెందిన విద్యార్థులు పోస్టర్ మేకింగ్‌లో కూన పల్లవి (బిటిబిసి) సిక్స్ సేమ్ ప్రథమ బహుమతి, జక్కుల హర్షిత (బిజెడ్సి) సిక్స్‌సెమ్ ద్వితీయ బహుమతి సాధించారు. అదేవిధంగా డిబేట్ గ్రూప్ డిస్కషన్‌లో బొడ్డుపల్లి శాలిని (బిటిబిసి) థర్డ్‌సెమ్ ప్రథమ బహుమతి, మేకల అక్షయ (బిజెడ్సి) థర్డ్ సెమ్ ద్వితీయ బహుమతి సాధించారు. వీరిని కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జె.రవీందర్, లెక్చరర్స్ అభినందించారు.

# మంథని వార్త



## మార్కెట్ కమిటీ డైరక్టర్ పదవికి వంశీ రాజీనామా

మంథని - ప్రభాతవార్త

మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరక్టర్ పదవికి గొబ్బూరి వంశీ మంగళవారం రాజీనామా చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బిఆర్‌ఎస్ పార్టీ పరాజయం పాలుకావటంతో నైతిక భాధ్యతతో తాను తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈమేరకు రాజీనామా లేక మార్కెట్ కమిటీ కార్యదర్శికి అందించారు.

## దాడి కేసు నమోదు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన అల్లం జగన్ అనే వ్యక్తి తనపై దాడికి పాల్పడ్డాడని అదే గ్రామానికి చెందిన అక్కల స్వామి మంగళవారం ముత్తారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మంగళవారం ఉదయం 9.30గంటల సమయంలో గ్రామంలో తనను అకారణంగా జగన్ అడ్డుకొని, పరుష పదజాలంతో దుర్భాషలాడటమే కాకుండా తనపై దాడి చేశాడని, అంతేగాకుండా తీవ్ర పరిణామాలు ఉంటాయంటూ హెచ్చరింపులు సైతం చేశాడని ఈ మేరకు స్వామి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు తెలిపారు.

## తుపానుతో భయాందోళనలో రైతులు

రుదర్రంగి ప్రభాతవార్త :



ప్రభవంతో భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు సూచించడంతో రైతులు భయందళన చెందుతుందన్నారు. వాతవరణంలో మార్పులు రావడంతో ఎక్కడ వర్షాలు కురుస్తాయని భయంతో రైతులు అప్రమత్తమయ్యారు. కోసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ఆరబెడుతున్నారు. ఎక్కడ వర్షం పడుతుందోనని రైతులు వరి కుప్పలు చేసి టార్పలీన్ కవర్‌లు కప్పి పంటను రైతులు కాపాడకుంటున్నారు.

## కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి

**- కౌన్సిలర్ కొట్టె అశోక్**

**చొప్పదండి ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అది కేవలం కాంగ్రెస్‌తోనే సాద్యం అవుతుందని చొప్పదండి పురపాలక సంఘం కౌన్సిలర్ కొట్టె అశోక్ అన్నారు. ప్రజలు అందుకే కాంగ్రెస్ పార్టీకి పట్టెం కట్టారని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు సమన్వయం జరగలంటే కాంగ్రెస్‌తోనే సాద్యం అవుతుందనిఅన్నారు. గత ప్రభుత్వ హయంలో నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూమ్‌లు గాని, దళితులకు మూడు ఎకరాల భూమి గాని ఇవ్వలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరాగాంధీ హయం లో ఇచ్చిన ఇంటి స్థలాలు, ఇండ్లు ఉన్నాయని అన్నారు. చొప్పదండి నియోజకవర్గ ప్రజలు మేడిపల్లి సత్యంను ఎమ్మెల్యేగా బారీ మేజార్టీతో గెలిపించడం హర్షనియమని అన్నారు. మేడిపల్లి సత్యం హయంలో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. రెండుసార్లు ఓటమి చవిచూసిన వెనుదిరగకుండా ప్రజా సమస్యలమీద నిరంతరం ఆయన పోరాటం చేశారని అందుకే ప్రజలు పట్టెం కట్టారని అన్నారు.

# జిల్లాలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** జిల్లాలో సాధారణ ప్రసవాలు జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆరోగ్య శాఖ సిబ్బంది, ప్రోగ్రాం అధికారులు, స్త్రీ శిశు సంక్షేమ అధికారులతో గర్భిణీ స్త్రీలకు కల్పించాల్సిన సౌకర్యాలు, సాధారణ ప్రసవాలపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మాతాశిశు సంక్షేమంలో భాగంగా గర్భిణీలను గుర్తించి వారి వివరాలను మొదటి త్రైమాసికంలోనే నమోదు చేయాలని, వారికి అవసరమైన టీకాలు అందించడంతో పాటు రక్తహీనతను కూడా నమోదు చేయించాలని తెలిపారు.





రక్త హీనత ఉన్న వారిని గుర్తించి, వారికి హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచేలా అవసరమైన మందులను అందించాలని అన్నారు. జిల్లాలో సాధారణ కాన్పుల కంటే ఆపరేషన్ కాన్పులు అధికంగా ఉన్నందున, ప్రతి పిహెచ్సిలో సాధారణ కాన్పులు జరిగేలా చూడాలని, సాధారణ ప్రసవాల వైపు గర్భిణీలను ప్రోత్సహించాలని సూచించారు. గర్భిణీలకు అన్ని విధాల ఆరోగ్య సేవలు అందించి మాతా, శిశు మరణాలు తగ్గించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి లలితాదేవి, డిడబ్ల్యూఓ సరస్వతి, డిసిహెచ్ఎస్ డాక్టర్ కృష్ణ ప్రసాద్, ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు, సూపరింటెండెంట్‌లు, అంగన్ వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసా వహిస్తాను

**- బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధైర్యపడవద్దు**

**- ఆరు గ్యారెంటీ పథకాల అమలుకు సహకరిస్తాం, లేకుంటే ప్రజల పక్షాన పోరాటం చేస్తా: మాజీ ఎమ్మెల్యే దాసరి**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చిన పెద్దపల్లి ప్రజలకు ధన్యవాదాలు, తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో వేల కోట్ల రూపాయలతో పెద్దపల్లి నియోజక వర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయి. 2014, 2018లో ప్రజల ఆశీర్వాదంతో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఇచ్చిన అవకాశంతో ప్రజలకు నిరంతరం సేవ చేసి, ఈ పది సంవత్సరాల కాలంలో నియోజక వర్గ అభివృద్ధి కోసం తీవ్రంగా కృషి చేశానని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచన మేరకు, వారి ఆశీస్సులతో ఈ నియోజక వర్గంలో వేల కోట్ల రూపాయలతో సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు అందజేశామని, నియోజక వర్గంలో దాదాపు 43వేలకు పైగా పెన్షన్లు, 11వేలకు పైగా కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులు, 27వేల మదికి కెసిఆర్ కిట్లు, సుమారు పది వేల మందికి సిఎంఆర్ఎఫ్, ఎల్ఓసిలు, 85వేలకు పైగా రైతులకు రైతు బంధును ఈ నియోజక వర్గంలో అందజేశామని అన్నారు. నియోజక వర్గంలో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీటిని ఇవ్వడంలో సఫలీకృతం అవ్వడం జరిగిందని, ప్రతి గ్రామంలో 90శాతంకు పైగా అంతర్గత సిసి రోడ్లు, ప్రతి మండల కేంద్రానికి డబుల్ రోడ్డు నిర్మాణం, జూలపల్లి, ఓదెల మండలాలకు ఈ మధ్య కాలంలోనే డబుల్ రోడ్ల కోసం అనుమతి తీసుకోవడం కూడా జరిగిందని అన్నారు. కార్యకర్తలు అధైర్య పడవద్దని, మనం నిజాయితీగా అభివృద్ధి, సంక్షేమం చేసి ప్రజల తీర్పు



కోరామని, కానీ వారి తీర్పు మనకు అనుకూలంగా రాలేదని, మనం వారి తీర్పును శిరసా వహించాలని, భవిష్యత్‌లో తిరిగిప్రజలు మనకే అవకాశం ఇస్తారని పేర్కొన్నారు.అదేవిధంగా ఇంత కాలం ఏ విధంగా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం చేయడం జరిగిందో, అదేవిధంగా రాబోయే రోజుల్లో కూడా నిరంతరం పెద్దపల్లిలోనే ప్రజలకు అందుబాటులో ఉండి, నేను బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు అందరూ ప్రజా సంక్షేమం, అదేవిధంగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ముందుంటానని తెలిపారు. 2014, 2018 సంవత్సర కాలంలో బిఆర్ఎస్ పార్టీ గెలిచినప్పుడు అన్ని పార్టీలను కలుపుకొని పోయి అభివృద్ధి కోసం ముందుకు పోతే, ఈ రోజు కాంగ్రెస్ పార్టీ గెలిచిన మూడు రోజుల్లో బిఆర్ఎస్ నాయకులపై దాడులకు పాల్పడటాన్ని ప్రజలు చూస్తున్నారని, దాడుల సంస్కృతి కాంగ్రెస్ నరనరాన జీర్ణించుకుపోయినట్లు ఈ దాడులను చూస్తే తెలుస్తుందని అన్నారు. ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తారని, రాబోయే రోజుల్లో ప్రజలే తగన గుణ పాఠం చెబుతారని అన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి, జడ్పిటిసి గంట రాములు, జడల సురేందర్, తబ్రోజ్, బండారి శ్రీనివాస్‌తోపాటు ఎంపిపిలు, జడ్పిటిసిలతోపాటు తదితరులున్నారు.

# సమర్ధవంతమైన విధులు ద్వారానే అద్భుత ఫలితాలు



**- ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికల నిర్వహణలో పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయం - జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఇన్సిడెంట్ ఫ్రీగా ఎన్నికల నిర్వహణలో పోలీస్ అధికారులు సిబ్బంది





యొక్క కృషి అభినందనీయమని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.స్థానిక సుమంగళి గార్డెన్ జిల్లా పోలీసుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన రోజు నుండి కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు అధికారుల,సిబ్బంది క్రమశిక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించడం వల్లే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. అవసరమైన ప్రదేశాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు చేయడం ద్వారా అన్ని రకాల అక్రమ తరలింపులు అడ్డుకోవడం సాధ్యమైందని అన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించిన బిఎస్ఎఫ్ అధికారులను జిల్లా ఎస్పీ శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ యొక్క కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు ప్రభాకర్‌రావు, భీమ్‌రావు, జనార్ధన్‌రెడ్డి, డిఎస్పీలు రవీంద్రకుమార్, వెంకటస్వామి, రవీంధ్రరెడ్డి, డి.వి రంగారెడ్డి, సిఐలు, రిజర్వు ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, బిఎస్ఎఫ్ అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను కలిసిన చల్మెడ



**వేములవాడ, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును మంగళవారం ఆయన ఫామ్‌హౌస్‌లో వేములవాడ బిఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మినర్సింహ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణపై పలు కీలక అంశాలపై చర్చించారు.

# జీవన్‌రెడ్డికి కేబినేట్లో చోటు

**రాష్ట్రం ఏర్పడ్డాక తొలి ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపు**

**ఎమ్మెల్సీగా అత్యధిక మెజార్టీతో గెలుపు**

**రాష్ట్రంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుల్లో మచ్చలేని నాయకుడు**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాటిపర్తి జీవన్‌రెడ్డికి కొత్తగా తెలంగాణలో ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో కేబినేట్‌లో చోటు దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. జగిత్యాల నుండి ఎమ్మెల్యేగా పోటీచేసి పరాజయం పొందినప్పటికీ ఎమ్మెల్సీ 2025 వరకు పదవికాలం ఉండడంతో పాటు ప్రతి అంశంలోనూ పట్టు కలిగి ఉండడం, రాజకీయ అనుభవం,పార్టీకి ప్రతికూల పరిస్థితుల్లోనూ,బిఆర్ఎస్ ప్రభంజనం విచినా తట్టుకుని 2014లో జగిత్యాల ఎమ్మెల్యేగా ఎన్నికై ఉత్తర తెలంగాణ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టతకు పాటపడ్డారు.గతంలో కెసిఆర్‌పై రెండుసార్లు కరీంనగర్ ఎంపిగా కాంగ్రెస్ అధిష్టానం ధీటైన అభ్యర్థిగా జీవన్‌రెడ్డిని పోటీలో దింపింది. రెండుసార్లు మంత్రిగా,ఆరు సార్లు ఎమ్మెల్యేగా,ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగుతున్న జీవన్‌రెడ్డి అవసరాన్ని కాంగ్రెస్ అధిష్టానం గుర్తించి మంచి పోర్టుపోలియో కట్టబెడుతారనే ప్రచారం జరుగుతోంది. ధర్మపురి, చొప్పదండి,వేములవాడ ఎమ్మెల్యేలుగా గెలుపొందడానికి జీవన్‌రెడ్డి కృషి మరువలేనిదని కార్యకర్తలు, నాయకులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. ప్రతిపక్షాలను ఎదుర్కొవడంలో జీవన్‌రెడ్డి సరైన నాయకుడన్న పేరుంది. వీటన్నింటితో పాటు,రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నిజామాబాద్, కరీంనగర్ పార్లమెంట్ స్థానాల్లో పార్టీని, అభ్యర్థుల గెలుపుకోసం పాటుపడే సమర్థ నాయకుడని భావించి, ఓటమి చెందినప్పటికీ ఎమ్మెల్సీ కోటలో జీవన్‌రెడ్డికి మంత్రి పదవిలోకి తీసుకుంటారని కాంగ్రెస్ వర్గాల్లో చర్చజోరుగా సాగుతోంది.

## ప్రొ.కోదండరాంను కలిసిన జగిత్యాల టిజెఎస్ నాయకులు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో కీలకపాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమాల రథసారథి,తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొ.కోదండరాంను జగిత్యాల జిల్లా టిజెఎస్ నాయకులు మంగళవారం హైదరాబాద్ వెళ్లి కలిశారు.టిజెఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి,కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ కంతి మోహన్‌రెడ్డి,విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి కేశపాక తరుణ్,నాయకులు గోగుల రాజు తదితరులు మంగళవారం హైదరాబాద్ వెళ్లి ఆచార్య కోదండరాంను కలిశారు.తెలంగాణ రాష్ట్రంలో సాధించిన ఎన్నికల ఫలితాల దృష్ట్యా కోదండరాంను వారు శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ జన సమితి సంపూర్ణ మద్దతుతో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలపై,కొన్ని చోట్ల ఓటమికి గల కారణాలపై కూలంకషంగా వారు చర్చించారు.నూతన ప్రభుత్వ ఏర్పాటు విధానం, టిజెఎస్ పక్షాన ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాల్సిన ప్రజా సమస్యలను, అమరవీరుల త్యాగాలు, ఉద్యమ కారుల గుర్తింపు తదితర విషయాలపై చర్చించారు.రానున్న పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికలు,తెలంగాణ జన సమితి పాత్రపై కూడా వారు మాట్లాడారు.

